ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని నాలుగు కోట్ల మంది యువజనులకు నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చేందుకు రెండు లక్షల కోట్ల రూపాయల భారీ నిధులను ఈ ఏడాది బడ్జెట్ లో కేటాయించారని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.
2. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీని పొరపాట్లకు తావు లేని సంస్థగా తీర్చిదిద్దుతామని , నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైనవారిని విడిచిపెట్టే ప్రసక్తి లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టంచేశారు.
3. UK విదేశాంగ కార్యదర్శి డేవిడ్ ల్యామీ ఈరోజు నుంచి మన దేశంలో పర్యటిస్తారు.
4. మహిళల ఆసియా కప్ క్రికెట్ పోటీలో నిన్న రాత్రి జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ లో నేపాల్ ని ఓడించి భారత జట్టు సెమీఫైనల్స్ లో స్థానం సంపాదించుకుంది.

**BUDGET :** ఎన్.డి.ఏ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి మొదటిసారి కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ లో ఉత్పాదకత , వ్యవసాయం, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి, సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు , నూతన ఆవిష్కరణల పరిశోధన , అభివృద్ధితో పాటు 9 ప్రాధాన్యత అంశాలను ప్రస్తావించారు. **(NSD)**

**AMIT SHAH- BUDGET:** మనదేశంలో ఆర్థిక ప్రగతిని జాతి యువజనుల శక్తిని కలబోసినందుకు ఈ ఏడాది బడ్జెట్ చారిత్రాత్మకమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. వివిధ రకాల నైపుణ్యాల్లో దేశంలో నాలుగు కోట్ల పది లక్షల మంది యువజనులకు శిక్షణ ఇచ్చేందుకు .. రెండు లక్షల కోట్ల రూపాయల బృహత్ నిధిని బడ్జెట్లో ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు . అంతేకాకుండా 500 కంపెనీలలో ఇంటర్న్ షిప్ ద్వారా కోటి మంది యువజనులకు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇస్తారని కూడా ఆయన చెప్పారు. ఉపాధితో అనుసంధానం చేసిన ఈ చర్యల వల్ల వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఆయన అన్నారు. కొత్తగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే వారికి ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని కూడా వర్తింప చేస్తారని , దీనివల్ల రెండు కోట్ల 90 లక్షల ఉద్యోగాలు ఏర్పడడంతో పాటు భారత్లో వ్యవస్థీకృత రంగం ఉపాధి కల్పనకు చోదక శక్తిగా నిర్ణయాత్మకమైన పాత్ర పో షిస్తుందని

ఆయన అన్నారు. ముద్ర రుణాల పరిమితిని 10 లక్షల నుంచి 20 లక్షల రూపాయలకు పెంచడం వల్ల వ్యాపార వాణిజ్యాల్లో వెసులుబాటు పెరగడంతో పాటు చిన్న తరహా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉపాధి కల్పన జరిపే విధంగా కొత్త మార్గాలను ఏర్పాటు చేయగలుగుతారని అమిత్ షా అన్నారు. **(NSD)**

**NEW MINISTER- RAILWAYS BUDGET**: కేంద్ర బడ్జెట్లో రైల్వేలకు కేటాయింపులు చారిత్రకమైన స్థాయిలో ఉన్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ అన్నారు. బడ్జెట్లో రికార్డ్ స్థాయిలో రెండు లక్షల 62 వేల కోట్ల రూపాయలను రైల్వేలకు కేటాయించారని, దీనివల్ల రైల్వేల అభివృద్ధికి ఊపు లభిస్తుందని వైష్ణవ్ అన్నారు. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో లక్షా 8 వేల కోట్ల రూపాయలను కేవలం రైల్వే భద్రత సంబంధించిన కార్యకలాపాలకు కేటాయించామని ఆయన చెప్పారు. 2014లో రైల్వేలకు బడ్జెట్ కేటాయింపు కేవలం 35 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉందని ఆయన చెప్పారు. భద్రత ప్రయాణికుల సౌకర్యం సామర్థ్యాల పెంపు రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదలపై బడ్జెట్ దృష్టి సారించిందని ఆయన అన్నారు. **(NSD)**

**CONGRESS BUDGET REAX**: 2024-25 బడ్జెట్ ను విమర్శించిన కాంగ్రెస్ పార్టీ సామాన్య మానవులకు ఎలాంటి ఊరట లభించలేదని అన్నది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ .. ఈ బడ్జెట్ బిజెపి మిత్ర పక్షాలకు మాత్రమే మేలు చేసిందని ఆరోపించారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే .. దేశం మొత్తం ద్రవ్యోల్బణంతో కష్టపడుతుండగా ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను గురించి అసలు బడ్జెట్లో ప్రస్తావన లేదని అన్నారు. యువజనుల కోసం కాంగ్రెస్ రూపొందించిన పథకాన్ని కాపీ కొట్టిన ప్రభుత్వం , దాని పేరు మార్చి బడ్జెట్లో సమర్పించింది అని కూడా ఆయన ఆరోపించారు. **(NSD)**

**EDUCATION MINISTER – NEET**: నీట్ యూజీకి సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పారదర్శకమైన , తప్పులకు , అవక తవకలకు తావులేని పరీక్షా వ్యవస్థను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని ఆయన చెప్పారు . ప్రభుత్వం.. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీని లోపాలకు తావు లేని సంస్థగా తీర్చిదిద్దుతుందని , నీట్ -యూజీ లీకేజ్ తో సంబంధం ఉన్న వారిని విడిచి పెట్టే ప్రసక్తి లేదని ఆయన చెప్పారు. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా పునర్ వ్యవస్థీకరించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారని , ఈ కమిటీ నిపుణుల అభిప్రాయాలు వివిధ రకాల ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేస్తోందని విద్యామంత్రి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నీట్ యూజీ పేపర్ లీకేజ్ కి సంబంధించి దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందనియ భారతీయ విద్యా వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల వ్యాఖ్యలు చేస్తోందని అంటూ ఆయన .. ఆ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీట్ అంశంపైన అరాచకమైన పరిస్థితిని అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నీట్ యూజీ పరీక్షను మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీం కోర్టు నిన్న తీర్పు ఇచ్చింది. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

చంద్రచూడ్, జస్టిస్ JB పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నీట్ పేపర్ లీకేజీ వాస్తవమేనని , అయితే పరీక్ష విశ్వసనీయతను దెబ్బ తీసే విధంగా వ్యవస్థాపరంగా తప్పులు జరిగాయని చెప్పలేమని అన్నారు. ఈ పరీక్ష మళ్ళీ నిర్వహిస్తే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని, 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. **(NSD)**

**UK FOREIGN SECRETARY:** యునైటెడ్ కిం గ్ డ మ్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ ల్యా మీ మన దేశంలో పర్యటించేందుకు ఈరోజు ఢిల్లీ చేరుకుంటారు . భారత యునైటెడ్ కిం గ్ డ మ్ స్వే చ్ఛా, వాణిజ్య ఒప్పందం సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడంపై ప్రధానంగా ఆయన మన దేశ నాయకులతో చర్చిస్తారు. ప్రధానమంత్రి కేర్ స్టార్మర్ నేతృత్వంలో లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆ దేశం నుంచి మన దేశానికి అత్యున్నత స్థాయిలో పర్యటన జరగడం ఇదే మొదటి సారి. డేవిడ్ ల్యామీ, మన విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశంకర్ ను ఈ సాయంత్రం కలుసుకుంటారు . వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్, భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తోనూ చర్చలు జరిపిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మో దీని ఆయన కలుసుకుంటారు. అంతకుముందు ఈనెల ఆరో తేదీన జరిపిన ఫోన్ సంభాషణలో నరేంద్ర మో దీ, బ్రిటన్ ప్రధానమంత్రి రెండు దేశాల మధ్య ఒక సజీవ వంతెన నిర్మించడం అవసరమని 2030 నాటికి భవిష్య ప్రణాళికను రూపొందించుకోవడంతో పాటు రక్షణ, క్రిటికల్, ఆవిర్భావ సాంకేతిక పరిజ్ఞానం వాతావరణంలో మార్పులు మొదలైన రంగాల్లో సహకారాన్ని విస్తృతం చేయాలని నిర్ణయించారు. **(NSD)**

**JAL JEEVAN MISSION**: దేశవ్యాప్తంగా 15 కోట్ల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం ద్వారా కేంద్ర జలజీవన్ మిషన్ చారిత్రాత్మక మైలురాయిని దాటింది. ఈ మిషన్ ఐదు సంవత్సరాల వ్యవధిలో ఈ విజయాన్ని సాధించింది. 2019 నాటికి మూడు కోట్లు ఉన్న కనెక్షన్లు 2024 నాటికి 15 కోట్లకు చేరుకున్నాయి. 2024 కల్లా ప్రతి గ్రామీణ గృహానికి మంచినీటిని కొళాయి ద్వారా సరఫరా చేసే లక్ష్యంతో 2019లో జాతీయ జలజీవన్ మిషను ప్రకటించారు . కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ .. ఈ కొత్త మైలురాయి వల్ల దేశ ప్రజలకు మంచి పరిశుభ్రమైన నీరు లభించడమే కాక వారి జీవన నాణ్యత మెరుగైందని అన్నారు. ఇంతవరకు 100% పంపు నీటి సరఫరాను ఎనిమిది రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధించారు. **(NSD)**

**ETHIOPIA LANDSLIDE:** ఇథియోపియాలో భారీగా కొండ చరియలు విరిగిపడ్డ దుర్ఘటనలో మృతుల సంఖ్య 229 కి పెరిగింది. దక్షిణాది ప్రాంతంలో ఉన్న గేజే గోఫా జిల్లాలో మొన్న ఈ కొండ చరియలు విరిగిపడ్డాయని ప్రభుత్వ మీడియా తెలిపింది. సహాయ రక్షణ చర్యలు కొనసాగడంతో మృతుల సంఖ్య పెరగవచ్చునని స్థానిక అధికారి ఒకరు తెలియజేశారు. దేశం దక్షిణ ప్రాంతంలో రెండు చోట్ల ఈ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగిన చోట సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నవారు రెండో సారి కొండచరియలు ముంచెత్తడంతో శిథిలాల కింద

చిక్కుకునిపోయారు. మృతుల్లో 148 మంది పురుషులు , 81 మంది మహిళలు ఉన్నారు. సహాయ కార్యకర్తలే శిథిలాల కింద చిక్కుకోవడంతో మృతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. **(NSD)**

**CRICKET-ASIA CUP:** మహిళల ఆసియా కప్ టీ20 క్రికెట్ టోర్నమెంట్లో భారత్ నిన్న జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్లో నేపాల్ ను ఓడించి సెమీఫైనల్స్ లో స్థానం సంపాదించుకుంది. శ్రీలంకలోని డంబుల్లాలో జరిగిన మ్యాచ్లో భారత్ 82 పరుగుల తేడాతో విజయం సాధించింది . భారత్ నిర్దేశించిన 179 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో నేపాల్ జట్టు 96 పరుగులు మాత్రం చేయగలిగింది . గ్రూప్-A నుంచి ఇప్పటికే భారత పాకిస్తాన్ జట్లు సెమీఫైనల్స్ కి చేరుకున్నాయి. **(NSD)**

**BUDGET:** Finance Minister Nirmala Sitaraman presents first Union Budget of NDA Government’s third term today in Lok Sabha for 2024-25 financial year. The Union budget has listed out nine priorities for generating opportunities for all. These priorities are productivity and resilience in agriculture, employment and skilling, inclusive human resource development and social justice, manufacturing and services, Urban development, Energy security, infrastructure, innovation research and development and next generation reforms. The finance minister announced measures to give boost to agriculture, MSMEs, Manufacturing and infrastructure sectors.

**AMIT SHAH- BUDGET :** Union Home Minister Amit Shah has said that the Union Budget 2024-25 will go down in history for coupling Bharat's economic growth with the torque of the nation's youth power. In a social media post, Mr Shah said the Budget provides for a massive fund of two lakh crore rupees to train 4.10 crore youth in a wide range of skills while envisioning another game-changing move of providing world-class training to one crore youth through internships in top 500 companies. The Home Minister said that the ground-breaking employment-linked initiatives announced in the Union Budget will contribute to job creation in the formal sector. He added that the initiatives involving the Provident Fund scheme and incentives for new entrants are likely to create 2.90 crore jobs and will play a decisive role in turning Bharat's formal sector into a job-creating engine. Mr Shah also thanked the Prime Minister for inspiring Bharat's entrepreneurial spirit by increasing the limit of Mudra loans from 10 lakh to 20 lakh rupees. He said, the decision will not only enhance Bharat's ease of doing business further but will also set small and women entrepreneurs on the path to becoming job creators.

**UK FOREIGN SECRETARY:** UK Foreign Secretary David Lammy is scheduled to arrive in Delhi today. He will primarily hold talks on strengthening the Comprehensive Strategic Partnership and the India-UK Free Trade Agreement (FTA). This visit marks the first high-profile delegation from London since the formation of the Labour Party government under British PM Keir Starmer. Secretary Lammy will meet with External Affairs Minister S. Jaishankar this evening. Mr Lammy is also expected to hold discussions with Commerce Minister Piyush Goyal and NSA Ajit Doval, and call on Prime Minister Narendra Modi. Earlier, during a phone call on July 6, Prime Minister Narendra Modi and the British PM Keir Starmer discussed the importance of the living bridge between the UK and India, the 2030 roadmap and agreed there is a wide range of areas across defence, critical and emerging technology and climate change for the two countries to deepen their cooperation on.

**SC-NEET :** The Supreme Court today refused to cancel the NEET-UG 2024 examination on the ground of paper leak and malpractices. A bench comprising Chief Justice DY Chandrachud, Justices JB Pardiwala and Manoj Misra passed the order in a batch of petitions. The Court stated that there was no material to indicate that the leak was systemic affecting the sanctity of the entire exam. The Court also stated that ordering a re-examination will lead to serious consequences affecting over 23 lakh students and lead to disruption of the academic schedule, causing a cascading effect in the coming years.

**EDUCATION MINISTER – NEET :** Education Minister Dharmendra Pradhan has welcomed Supreme Court's verdict on NEET and said truth has finally prevailed. Addressing media over the apex court's verdict on NEET, Mr Pradhan said, Narendra Modi government is committed towards a transparent, tamper-free and zero-error examination system. He said, government is committed to making NTA a zero error organisation. He stressed that those who are involved in the NEET scam will not be spared. He added that a high-level committee for a complete revamp of NTA has been formed and the committee has collected expert opinions and studied various models.The Education Minister slammed Congress party and alleged that party leader Rahul Gandhi tried to misguide the people of the country by casting aspersions on Indian education system. He accused Mr Gandhi of trying to create civil unrest and anarchy on the NEET issue. He asked the opposition to apologize to the students.

**CONGRESS BUDGET REAX :** Congress has criticised the Union Budget 2024-25 and alleged that there is no relief for the common man in the Budget. In a social media post, Congress leader Rahul Gandhi claimed that the Budget favours BJP allies.The party President Mallikarjun Kharge alleged that the whole country is struggling with inflation, but there is no mention of steps to tackle inflation in the Budget. In a social media post, Mr Kharge accused the government of copying Congress' scheme for youth and changing the name.

**MINISTER- RAILWAYS BUDGET :** Union Minister for Railways Ashwini Vaishnaw has termed the allocation in the Union Budget 2024-25 for Railways as historic. Addressing media in New Delhi, Mr Vaishnaw said that the highest ever allocation to the tune of two lakh 62 thousand and 200 crore rupees has been made in the budget for Railways. He added that this will give a major boost to Railways.Mr Vaishnaw said that of the total budgetary allocation, over one lakh and 8 thousand crore rupees has been earmarked for safety related activities. He informed that before 2014, total budgetary allocation was only 35 thousand crore rupees.

**JAL JEEVAN MISSION :** The National Jal Jeevan Mission has achieved a historic milestone providing tap water connections to 15 crore rural households across the country. The Mission has showcased unprecedented speed and scale increasing rural tap connection coverage from three crore in 2019 to 15 crore in a short span of five years. The mission was announced in 2019, with the aim to provide tap water supply to every rural home by 2024. In a post on social media post, Jal Shakti Minister C.R. Patil said, this milestone has not only given a gift of pure water to the countrymen but also improved their quality of life. As on date, eight States and three Union Territories have achieved 100 per cent coverage. This includes Goa, Telangana, Haryana, Gujarat, Punjab, Himachal Pradesh, Mizoram, Arunachal Pradesh, Puducherry, Dadra and Nagar Haveli and Daman and Diu, and Andaman and Nicobar Islands.

**ETHIOPIA LANDSLIDE:** The death toll from two landslides in southern Ethiopia has jumped to 229 and could rise further as the search for survivors and casualties continue. Following heavy rain, a landslide buried people in Geze Gofa district in Southern Ethiopia on Sunday night, then a second one engulfed others who had gathered to help on Monday morning. Officials said, 148 men and 81 women were among the victims. The number of deaths increased significantly when rescuers themselves became trapped. Prime Minister Abiy Ahmed expressed profound sorrow over the tragic loss of lives. Seasonal rains cause such landslides in the East African country.

**CRICKET-ASIA CUP:** In Women Asia Cup Cricket, India sealed their spot in the semifinals with a dominating 82-run victory over Nepal in their final group match at Dambulla in Sri Lanka. Chasing the target of 179, Nepal managed to score just 96 runs in 20 overs. For India Deepti Sharma clinched three wickets, while Radha Yadav and Arundhati Reddy took two wickets each. Earlier, opting to bat first, Indian openers Shafali Verma with 81 off 48 balls and Dayalan Hemalatha with 47 stitched together 122 runs partnership for the first wicket as India posted 178. Shafali Verma declared player of the match. From Group A, India and Pakistan have qualified for the semifinals, while Nepal and UAE have been eliminated. The semifinal spots from the group are yet to be determined.